



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
అక్టోబర్ 15, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## మీ మీద మాకు నమ్మకం లేదు

కెనడా ప్రధానిపై భారత్ ఆగ్రహం

## ప్రొఫెసర్ సాయిబాబాకు కన్నీటి వీడ్కోలు

వేలాది మందితో జవహర్‌నగర్ జన సంద్రం

గన్‌పార్క్‌లో నివాళులకు అనుమతి నిరాకరణ

భౌతికకాయం.. గాంధీ మెడికల్ కాలేజీకి



# మేం ఇక్కడే ఉంటాం!

**మళ్లీ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు.. డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులు సవాల్**

**తెలంగాణలోనే ఉంటామన్న ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, రొనాల్డ్‌రోస్**

**ఏపీలోనే ఉంటానంటూ సృజన పిటిషన్లు నేడు విచారణ.. క్యాట్ నిర్ణయంపై ఉత్కంఠ**

హైదరాబాద్, అక్టోబరు 14 : ఉమ్మడి రాష్ట్ర విభజన సందర్భంగా చేపట్టిన క్యాడర్ కేటాయింపుల ప్రకారం.. ఏపీ, తెలంగాణకు కేటాయించిన అధికారులు ఆయా రాష్ట్రాలకు వెళ్లేందుకు ససేమిరా అంటున్నారు. ఏ రాష్ట్రానికి కేటాయించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అదే రాష్ట్రానికి వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన రిలీవింగ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు ఐఏఎస్ అధికారులు మళ్లీ సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్) హైదరాబాద్‌ను ఆశ్రయించారు. తాము ప్రస్తుతం పని చేస్తున్న రాష్ట్రంలోనే ఉంటామని, కేంద్రం ఇచ్చిన అస్పష్ట ఆదేశాల (నాన్ స్పీకింగ్ ఆర్డర్)ను కొట్టేయాలని కోరారు. ఈ మేరకు కాట ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, గుమ్మడి సృజన, రొనాల్డ్‌రోస్.. క్యాట్‌లో వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. వీరిలో సృజనను తెలంగాణకు కేటాయించగా.. ప్రస్తుతం ఆమె ఏపీలో పనిచేస్తున్నారు. మిగిలిన నలుగురిని ఏపీకి కేటాయించగా.. వారు తెలంగాణలో పనిచేస్తున్నారు. వీరి పిటిషన్లు మంగళవారం లతా బస్వరాజ్ పాట్నే, శాలినీ మిశ్రా బెంచ్ ఎదుట విచారణకు రానున్నాయి. ఉమ్మడి ఏపీ విభజనకు ముందు కొత్తగా ఏర్పడబోయే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల విభజనకు 2014లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యూష్ సిన్హా కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇరు రాష్ట్రాలకు అధికారులను కేటాయించింది. అయితే ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. గతంలో తెలంగాణ సీఎసగా పనిచేసిన సోమేశ్‌కుమార్, డీజీపీగా పనిచేసిన

(మిగతా 2వ పేజీలో)





# మరిన్ని విభాగాల్లో పెట్టుబడులు పెట్టండి

**ఫోర్త్ సిటీలోనూ భూమి కేటాయిస్తాం..**

**ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూతో సీఎం రేవంత్‌రెడ్డి**

**కంపెనీ విస్తరణకు సహకరిస్తామని హామీ..**

**మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి కొంగరకలాన్‌లోని ఫ్యాక్టరీ సందర్శన**

హైదరాబాద్, అక్టోబరు 14 : తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే కంపెనీలకు తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కరలేదన్నారు. సోమవారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ (ఎఫ్ఐటీ) కంపెనీని ముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కంపెనీ పురోగతి, ఇతర అంశాలను అడిగి

(మిగతా 2వ పేజీలో)

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్కువకాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంది: కిషన్‌రెడ్డి




**పది సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్న కేంద్రమంత్రి**

**కాంగ్రెస్ పాలన కూడా బీఆర్ఎస్ పాలన లాగే ఉందని విమర్శ**

**తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని ఆగ్రహం**

## మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5% ఇన్సెంటివ్



**ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌పై చంద్రబాబు సమీక్ష**

**అధికారులకు దిశానిర్దేశం**

**పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన అధికారులు**

సచివాలయంలో ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చంద్రబాబు అన్నారు. అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడుదారులను ఆకర్షించి.... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు ఉండాలని చంద్రబాబు అన్నారు. ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై మరికొంత కసరత్తు జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. మిగిలిన మూడు పాలసీలను వచ్చే క్యాబినెట్ ముందుకు తీసుకువచ్చేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. దాదాపు 7-8 శాఖల్లో నూతన పాలసీలకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వం... వీటి రూపకల్పనపై మూడు నెలలుగా కొత్త కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి సూచనలు, పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, ఉత్తమ ఫలితాలు ఇచ్చిన ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా అధికారులు పాలసీలు

# ప్రొఫెసర్ సాయిబాబాకు కన్నీటి వీడ్కోలు

## వేలాది మందితో జవహర్‌నగర్ జన సంద్రం

## గన్‌పార్క్‌లో నివాళులకు అనుమతి నిరాకరణ

## భౌతికకాయం.. గాంధీ మెడికల్ కాలేజీకి



హైదరాబాద్ , అక్టోబరు 14 : పౌర హక్కుల ఉద్యమ నేత, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాకు పౌర సమాజం కన్నీటి వీడ్కోలు పలికింది. ప్రజా సంఘాలు, పౌర హక్కుల నేతలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు, మేధావులు తదితర రంగాల ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి కడసారిగా నివాళులర్పించారు. ప్రొఫెసర్ సాయిబాబా భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం 8 గంటలకు నిమ్స్ ఆస్పత్రి నుంచి గన్‌పార్కులోని తెలంగాణ అమరుల స్థూపం వద్దకు తీసుకెళ్లారు. అయితే, భౌతిక కాయాన్ని అక్కడ ఉంచడానికి వీల్లేదంటూ పోలీసులు అభ్యంతరం తెలిపారు. తెలంగాణ పోరాటంలో మమేకమైన వ్యక్తులు మరణించినప్పుడు గన్‌పార్కులోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన సందర్భాలున్నాయని.. అయినా, పోలీసులు సాయిబాబా భౌతిక కాయాన్ని అనుమతించకపోవడం ఏంటని ప్రజాసంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం భౌతిక కాయాన్ని మౌలాలి జవహర్‌నగర్‌లోని సాయిబాబా సోదరుడి నివాసానికి తరలించారు. అక్కడ వేలాది మంది సాయిబాబా భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. మధ్యాహ్నం 3 గంటలకు జవహర్‌నగర్ నుంచి ర్యాలీగా సాయిబాబా భౌతిక కాయాన్ని తీసుకొచ్చి గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు.

**నష్టాన్ని ఎవరూ పూడ్చలేరు: హరీశ్ రావు**

నిర్దోషిగా బయటకు వచ్చిన సాయిబాబా స్వేచ్ఛా జీవితాన్ని అనుభవించేలోపే మరణించడం బాధాకర మని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. దశాబ్ద కాలం ఆయన అన్యాయంగా జైలు శిక్ష అనుభవించారని, ఆయన జీవితంలో విలువైన ఆ సమయాన్ని ఎవరూ తిరిగి తీసుకురాలేరని అన్నారు. సాయిబాబాకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ సుప్రీం సీజే చంద్రచూడ్‌కు లేఖ రాశానని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తెలిపారు. కోర్టులో కేసు కూడా వేస్తామని ప్రకటించారు. సాయిబాబాది ప్రభుత్వ హత్యేనని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. సాయిబాబా మరణానికి కేంద్రమే పూర్తి బాధ్యత వహించాలని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.

**పలువురు ప్రముఖుల నివాళి..**

సాయిబాబా భౌతిక కాయానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నేత కే. కేశవరావు, కవయిత్రి జయప్రభ, జనశక్తి నేత అమర్, విమలక్క, మానవ హక్కుల నేత జీవన్ కుమార్, సీనియర్ జర్నలిస్టు కే. రాంచంద్రమూర్తితో పాటు పలువురు నేతలు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి నేతలు సాయిబాబా భౌతిక కాయానికి అంజలి ఘటించారు.

# మేం ఇక్కడే ఉంటాం!

అంజనీకుమార్ సహా 15 మంది అధికారులు అప్పట్లో క్యాట్‌ను ఆశ్రయించారు. క్యాట్ సదరు అధికారులకు అనుకూలంగా ఉత్తర్వులు ఇవ్వడంతో అప్పటి నుంచి వారు కేంద్ర కేటాయింపులకు విరుద్ధంగా తెలంగాణ, ఏపీలో కొనసాగుతున్నారు.

**కేంద్రం నిర్ణయమే అంతిమం..!**

క్యాట్ ఉత్తర్వులపై డీవోపీటీ (కేంద్రం) హైకోర్టును ఆశ్రయించగా.. అప్పటి చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తెలంగాణ సీఎసగా ఉన్న సోమేశ్‌కుమార్ కేసును మొదటి కేసుగా తీసుకుని తీర్పు ఇచ్చారు. సోమేశ్‌కుమార్ ఏపీకి వెళ్లాలని, కేంద్రం నిర్ణయమే అంతిమమని తీర్పులో స్పష్టం చేశారు. ఆ తర్వాత మిగతా కేసుల్లో.. కేసుల వారీగా ప్రత్యేక అంశాలు, సమస్యలు ఇమిడి ఉన్నాయని అధికారులు పేర్కొనడంతో అవన్నీ జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి ?నేతృత్వంలోని డివిజన్ బెంచ్‌కు బదిలీ అయ్యాయి. వాటిపై విచారణ చేపట్టిన జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి ద్విసభ్య ధర్మాసనం.. అధికారులు తమ సమస్యలను వివరిస్తూ కేంద్రానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. కేసుల వారీగా వాటిని పరిశీలించి కేంద్రం నిర్ణయం తీసుకోవాలని పేర్కొంటూ పిటిషన్‌లను ముగించింది. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో అధికారులు.. తమ కేసులను పరిశీలించాలని, తాము ఇక్కడే ఉంటామని పేర్కొంటూ కేంద్రానికి వినతిపత్రాలు అందజేశారు. అయితే వారి విజ్ఞప్తులను కొట్టేస్తూ కేంద్రం తాజాగా ఈ నెల 9న ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడి అధికారులు అక్కడికే వెళ్లిపోవాలని, తొలుత కేటాయించిన రాష్ట్రాల్లోనే ఈ నెల 16న రిపోర్ట్ చేయాలని స్పష్టం చేసింది.



# మరిన్ని విభాగాల్లో పెట్టుబడులు పెట్టండి

తెలుసుకున్నారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అన్ని విధాలుగా సహకరిస్తామని మరోసారి భరోసా ఇచ్చారు. కంపెనీ విస్తరణలో భాగంగా తెలంగాణలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా యాంగ్ లియూను ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలన్నారు. ఫాక్స్‌కాన్ అదనపు పెట్టుబడులకు సిద్ధమైతే ఫోర్త్‌సిటీలోనూ భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొన్ని కార్యాచరణ సమస్యలను ఫాక్స్‌కాన్ ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకురాగా.. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే సంబంధిత అధికారులను రేవంత్ ఆదేశించారు. పక్కనే ఉన్న 66 ఎకరాల స్థలాన్ని కూడా తమకు కేటాయించాలని ఫాక్స్‌కాన్ ప్రతినిధులు కోరగా.. అసవరమైతే ఫోర్త్ సిటీలో మరింత ఎక్కువ స్థలం కేటాయిస్తామన్నారు. ముఖ్యమంత్రి వెంట ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంవో కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# స్టార్టప్ ఆంధ్ర... ఇది నినాదం మాత్రమే కాదు... ఆయుధం కూడా: మంత్రి నారా లోకేశ్

## ఢిల్లీలో లీడర్ షిప్ సదస్సులో పాల్గొన్న నారా లోకేశ్

## వరదల్లో డ్రోన్లు ఉపయోగించామని వెల్లడి

## ముంపు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడ్డాయని వివరణ

పరిశ్రమల స్థాపనకు భారత్ లో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో అనువైన వాతావరణాన్ని కల్పించి, ప్రోత్సహకాలు అందజేస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని తాజ్ మహల్ హోటల్ లో జరిగిన యుఎస్ ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం లీడర్ షిప్ సమ్మిట్ లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సదస్సుకు ఫోరమ్ చైర్మన్, జేసీ2 వెంచర్స్ వ్యవస్థాపకుడు జాన్ ఛాంబర్స్ అధ్యక్షత వహించారు. ఫైర్ సైడ్ సంభాషణలో ఆపిల్ ఇండియా మేనేజింగ్ డైరక్టర్ విరాట్ భాటియా అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సూటిగా సమాధానాలిచ్చారు. నేడు వేగంగా మారుతున్న అధునాతన సాంకేతిక ప్రక్రియలో స్టార్టప్ ఆంధ్ర అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, పరిపాలన విధానాన్ని సమూలంగా మార్చే ఓ అద్భుతమైన ఆయుధంగా ఉపయోగపడుతోందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అంకురాల ద్వారా సాంకేతికతను ఏకీకృతం చేసి వినూత్న మార్గాలు అన్వేషిస్తున్నట్లు చెప్పారు. గత నెలలో ఏపీలో సంభవించిన వరద విపత్తును సమర్థంగా ఎదుర్కోవడంలో అంకుర సంస్థల వినియోగం ఓ నూతన అధ్యాయంగా అభివర్ణించారు. సెప్టెంబర్ మొదటి వారంలో వరద ముంచెత్తినప్పుడు శాఖల మధ్య సమన్వయం, సవాళ్ళను సమర్థంగా ఎదుర్కొనేందుకే అనుసంధాన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. సహాయక చర్యల కోసం తొలిసారిగా తమ ప్రభుత్వం డ్రోన్‌ల వినియోగాన్ని ప్రారంభించిందని లోకేశ్ వివరించారు. విజయవాడలో 40 కిలోల వరకు మోసుకెళ్లగల డ్రోన్‌లను వినియోగించామని, ముంపు ప్రాంతాల్లో సహాయ చర్యలకు ఇవి ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు



# మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5% ఇన్సెంటివ్

ఆయా పాలసీలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ప్రతిపాదించనట్లు తెలిపారు. కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్ మెంట్, డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేశారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండ స్ట్రియల్ పాలసీ విధానాలను రూపొందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ....దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా కంపెనీలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెన్టివ్ లు దక్కుతాయని...ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. త్వరితగతిన ఉపాధి, ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహదం చేస్తాయని....ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను, విధివిధానాలను సమగ్రంగా స్టడీ చేసి.....నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒక కుటుంబం...ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్ తో ఎంఎస్ ఎంఈ పాలసీ ఉండాలని.. అది కూటమి ప్రభుత్వ విధానమని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పది అయితే బెదిరింపులు ఎందుకు?: జగన్



లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఏపీ అడ్డాగా మారిపోయిందని వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. ఇవాళ ఏపీలో మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ నిర్వహించిన నేపథ్యంలో, జగన్ భారీ ట్వీట్ చేశారు. లిక్కర్ మాఫియాకు చంద్రబాబే సూత్రధారి, పాత్రధారి అని ఆరోపించారు. ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి, ప్రైవేటు వారికి, మీ వారికి అప్పగించాలన్న నిర్ణయం అవినీతి కోసం మీరు వేసిన స్కెచ్ కాదా? అని ప్రశ్నించారు. మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మీ కనుసన్నల్లో ఎందుకు బెదిరింపులకు దిగారు? అంటూ జగన్ నిలదీశారు. "నీకింత, నాకింత అని కమీషన్లలో వాటాలు వేసుకున్నది నిజం కాదా? ఇష్టం వచ్చిన రేట్లకు అమ్ముకోండి అంటూ సిండికేట్లకు ఓకే చెప్పినట్టే కదా! ఇన్ని అరాచకాలకు పాల్పడిన మీరు... నిర్ణయించిన ధరకే మద్యం విక్రయాలు సాగించడం నిజమేనా? ప్రజలను మభ్యపెట్టడానికి చీప్ లిక్కర్ రేట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. అందుకోసం నాణ్యతను తగ్గించి, మరోవైపు అమ్మకాలు పెంచి, తద్వారా డిస్టిలరీల నుంచి లంచాల ఆదాయం పెంచుకునే కార్యక్రమం చేస్తున్నారు. ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం అమ్మితే అమ్మకాలపై ప్రభుత్వ నియంత్రణ ఉండటంది. మద్యం నియంత్రణ అనే ప్రాథమిక బాధ్యత దిశగా ప్రభుత్వాలు కాస్తయినా పనిచేసినట్టు ఉంటుంది. పక్కా లిక్కర్ వ్యాపారిలా ఆలోచిస్తున్నారు తప్ప, రాష్ట్రానికి తండ్రిస్థానంలో ఉన్న ముఖ్యమంత్రిలా ఎందుకు ఆలోచన చేయడంలేదు? గతంలో లాభాపేక్ష లేనందున బెల్టు షాపులు, పర్మిట్ రూమ్స్ రద్దయ్యాయి. కానీ ఇప్పుడా పద్ధతి ఎత్తివేసి దుకాణాల సంఖ్యను పెంచేసి, మొత్తం మీవాళ్లకు అప్పగించేశారు. వీళ్లు ఏర్పాటు చేసే పర్మిట్ రూములు, బెల్టు షాపులకు లెక్కే లేదు. లక్ష్యల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పే మీరు, ఇప్పుడు మీ స్వార్థం కారణంగా ప్రభుత్వ లిక్కర్ షాపుల్లో పనిచేసే 15 వేల మందిని రోడ్డున పడేశారు. చంద్రబాబు గారూ... మీ అక్రమార్జన కోసం, మీ వాళ్లకు అవినీతి డబ్బును సంపాదించడం కోసం మీరు తీసుకువస్తున్న మద్యం విధానం ప్రమాదకరం. అవినీతి ధ్యేయంగా అమలు చేస్తున్న ఈ లిక్కర్ పాలసీతో రాష్ట్రం మరింత వెనక్కి వెళుతుంది. మీ చర్యలను సరిదిద్దుకోకపోతే ప్రజల తరపున ఉద్యమిస్తాం" అని జగన్ స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్కువకాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంది: కిషన్‌రెడ్డి

**పది సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్న కేంద్రమంత్రి**

**కాంగ్రెస్ పాలన కూడా బీఆర్ఎస్ పాలన లాగే ఉందని విమర్శ**

**తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని ఆగ్రహం**



తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకున్నదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నవంబర్ 1వ తేదీ నుంచి బీజేపీ ఉద్యమ బాట పడుతుందన్నారు. హైదరాబాద్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పడిన తర్వాత పది సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం చాలా వెనుకబడిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కూడా బీఆర్ఎస్ లాగే ఉందని ఆరోపించారు. పేదలకు ఇళ్లు కట్టకుండా ఇళ్లు కూలుస్తున్న ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో భారీ మొత్తాన్ని కేటాయించిందని, కానీ ఇంత వరకు డీపీఆర్ తయారు చేయలేదన్నారు. కాంగ్రెస్‌పై వ్యతిరేకతతోనే హర్యానా రాష్ట్రంలో ప్రజలు బీజేపీకి ఓటేశారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సహకారం లేకుండా ముందుకు పోనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం తర్వాత జమ్ము కశ్మీర్‌లో బీజేపీకి ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందన్నారు. ప్రతి పదేళ్లకు ఒకసారి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. 2014లో బీజేపీ సభ్యత్వ సేకరణ తర్వాత మళ్లీ ఇప్పుడు 2024లో చేస్తున్నామన్నారు.





# 'మీ మీద మాకు నమ్మకం లేదు'.. కెనడా ప్రధానిపై భారత్ ఆగ్రహం

ఢిల్లీ : ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్ –కెనడా మధ్య దౌత్య పరమైన వివాదం రాజుకుంది. కెనడా దౌత్యవేత్తకు భారత్ సమన్లు జారీ చేసిం ది. విదేశాంగ మంత్రిత్వ కార్యాలయానికి కెనడా అధికారి స్టీవర్ట్ వీలర్ సమన్లను అందుకున్నారు. నిజ్జర్ హత్య కేసులో భారత హై కమిషన్ సహా, పలువురు దౌత్య వేత్తలను అనుమానితుల జాబితాలో చేర్చింది కెనడా. అంతేకాదు వారిని విచారణ చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిర్ణయాన్ని ఖండించింది భారత్. కెనడా వాదన అసమంజసమని కొట్టిపారేసింది. ట్రూడో సర్కార్ రాజకీయ ఎజెండాలో భాగమేనంటూ ఫైరయ్యింది. ట్రూడోకు భారత్ పట్ల విధ్వేష భావం ఉందని భారత్ తన ప్రకటనలో తెలిపింది. భారత్‌కు వ్యతిరేకంగా తీవ్రవాద,వేర్పాటువాద ఎజెండాలతో సంబంధం ఉన్న వ్యక్తులను ట్రూడో తన కేబినెట్‌లో చేర్చుకున్నారని విమర్శించింది.



## శబరిమల పాద యాత్రను ప్రారంభించిన భక్తులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డే లింగాపూర్ గ్రామానికి చెందిన యాచమనేని దీపక్ మూడోసారి అయ్యప్ప మాల ధరించాడు. భూపతిపూర్ గ్రామానికి చెందిన ముక్కెర నరేందర్ ఆరోసారి అయ్యప్పమాల ధరించాడు. రామాజీపేట్ గ్రామానికి చెందిన మామిడిపెల్లి లక్ష్మణ్ ఐదోసారి అయ్యప్ప మాల ధరించాడు. ఈ ముగ్గురు భక్తులు సోమవారం రోజు రాయికల్ పట్టణ కేంద్రంలోని అభినవ శబరిమల అయ్యప్పస్వామి దేవాలయంలో దీక్షను స్వీకరించారు. అనంతరం వారి ఇంటి నుండి శబరిమల పాదయాత్రకు బయలుదేరారు. శబరిమల శ్రీ అయప్ప స్వామిని దర్శించుకోవడానికి ఈ యాత్ర ప్రారంభించినట్లు, సంప్రదాయ రీతిలో నియమాలను పాటిస్తూ, స్వామి అయ్యప్ప వ్రతం ఆచరిస్తూ యాత్ర కొనసాగిస్తామని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం, శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం కోసం వేలాది భక్తులు పాదయాత్రలో పాల్గొంటారని, రాయికల్ మండలం నుండి పాద యాత్ర ప్రారంభించిన భక్తులు, తమ ఆధ్యాత్మిక విశ్వాసం మరియు భక్తి కోసం ఈ యాత్రను అంకితభావంతో చేస్తున్నామని తెలిపారు.

## గాలికుంటు వ్యాధి రాకుండా దూడలకు టీకాలు



మిర్యాలగూడ అక్టోబర్ 14:- (వార్త మిర్రర్) ఈ నెల 15నుండి నవంబర్ 14 వరకు 3 నెలలు పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని రమాదేవి విలేఖరులకు సోమవారం తెలిపారు. మిర్యాలగూడ పట్టణానికి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, విఏ ఆసీమ్, ఓఎస్ లు నారాయణ, శ్యాంలు, గోపాలమిత్రలు, శ్రీను, ప్రవీణ్, నాగమ్మ, శ్రీనులు మిర్యాలగూడ మండలంలోని కొన్ని గ్రామాలు, పట్టణంలోని కొన్ని వాడల్లో, ఆలగడప పశువైద్యశాల పరిధిలోని 27 గ్రామాలకు డాక్టర్ రమాదేవి, విఏ సుబానా, శ్రీకాంత్, ఓఎస్ వాళ్యా, విజయ, గోపాలమిత్రలు వెంకట్ రెడ్డి, అశోక్, తుంగపాడు పివిసి పరిధిలోని 27 గ్రామాలకు డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, విఎల్ఓ నజీర్, జెవిఓ జానిపాషా, కృష్ణ, ఓఎస్ నర్సయ్య, ఎఎంలు వెంకట్ రెడ్డి, విజేందర్, సతీష్, ప్రభాకర్, సందీప్ లు ప్రతి రోజు ఉదయం 7 నుండి 11 గంటల వరకు బృందాలకు కేటాయించిన గ్రామాలకు సిబ్బందితో టీకాలు వేస్తారని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## అధైర్య పడొద్దు. అండగా ఉంటాను.

### - బిజెపి రాష్ట్ర నాయకుడు- ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.

ఊర్కొండ అక్టోబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- అ ధైర్య పడొద్దు అండగా ఉంటానని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఊర్కొండ మండలం రాంరెడ్డి పల్లి గ్రామానికీ చేసిన గోవింద్ పర్వతాలు మృతి చనిపోవడం జరిగింది. విషయాన్ని తెలుసు కున్న మండల బీజేపీ అధ్యక్షులు ఒర్సు ఆంజనేయులు బీజేపీ రాష్ట్ర నాయకులు, ముచ్చర్ల జనార్దన్ రెడ్డికి తెలియజేయడంతో ఆయన వెంటనే స్పందించి ఆ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తక్షణమే ఆర్థిక సహాయంగా రూ”5000 అందించడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుజీవన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కృష్ణయ్య గౌడ్, శివ రాజా శ్రీశైలం బిజెపి సీనియర్ నాయకులు యాదగిరి, ఓబిసి మండల అధ్యక్షులు బ్రహ్మాచారి,గణేష్, శివ,రాము,హరీష్,మహేష్, మల్లేష్,ఇదమయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - బిసి నేత లింగంగౌడ్ డిమాండ్

మిర్యాలగూడ అక్టోబర్ 14:- (వార్త మిర్రర్) వరంగల్ జిల్లా దేశాయిపేటలో సామాజిక తత్త్వవేత మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తు పట్టణంలోని సాగర్ రోడ్డులోని పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల పెన్నిధి తన జీవితాన్ని పేద వర్గాలకు అంకితం చేసిన మహనీయుని విగ్రహాన్ని కూల్చడం మూర?పు చర్యగా జాజుల అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం గాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫారూక్, దేవతల సైదులు, నామ రవీందర్ పాల్గొన్నారు.

# కార్యదర్శి అక్బర్ సేవలు రాష్ట్రానికే ఆదర్శం

### ఘనంగా సన్మానించి “ప్రశంసా పత్రం” అందజేసిన విడిసి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 14

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్బర్ ను “శభాష్ అక్బర్ సాబ్” అంటూ గ్రామ ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటి కొనియాడారు. గ్రామ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఆయనకు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం అభినందనలతో కూడిన “ప్రశంసా పత్రం” అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ గత కొంత కాలంగా పంచాయతీ కార్యదర్శి అక్బర్ గ్రామానికి, ప్రజలకు అందజేస్తున్న సేవలను కొనియాడారు. గ్రామ పంచాయతీలో తగిన బడ్జెట్ లేకున్నా - ప్రజల సహకారంతో “బతుకమ్మ - దసరా” పండుగల ఉత్సవాలకు ఆయన చేసిన గొప్ప ఏర్పాట్లను, సౌకర్యాలను, ఆయన అందించిన సేవలను, స్వయంగా అక్బర్ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజల్లో, ఉత్సవాలలో కూడా పాల్గొన్న విధానాన్ని, సమయ స్ఫూర్తితో వ్యవహరించిన తీరును వివరించారు. కుల - మతాలకతీతంగా పంచాయతీ కార్యదర్శి అక్బర్ చేసిన సేవలను గ్రామ ప్రజలంతా గుర్తించి ముక్త కంఠంతో కొనియాడుతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి “అక్బర్ సేవలు” రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని, ప్రపంచ ఖ్యాతి పొందాలని వారంతా ఆశించారు. ఇలాంటి ప్రజా సేవకులు ఉంటే గ్రామాలు అత్యున్నత స్థాయిలో అభివృద్ధిని సాధిస్తాయని అన్నారు. ఇలాంటి ప్రశంసలు, పురస్కారాలు, అవార్డులు, రివార్డులు, పదోన్నతులు ఇంకా ఎన్నెన్నో అక్బర్ పొందాలని వారంతా మనసారా కోరుకుంటున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధి



కమిటి అధ్యక్షులు నక్క చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న, విడిసి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పెద్దనవేని రాజేందర్, సాంస్కృతిక కార్యదర్శి డా: నక్క రాజు, సహాయ కార్యదర్శి కళ్లెం నగేష్, కాశెట్టి మహేష్, మాజీ సర్పంచ్ మసర్తి రాజిరెడ్డి, దసర్తి పోచన్న, గంజి జగన్, అక్కల రాజేష్, నక్క సాయి, జంగ రవి, జంగ రమేష్, జంగ మల్లేశం, వడ్ల రమేష్, కేతి మల్లయ్య, ఇస్త్రీ పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రిమెంబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలి లిఎస్ఎఫ్ఐ డిమాండ్

మిర్యాలగూడ అక్టోబర్ 14:-( వార్త మిర్రర్) స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు పోయేదేలా అని జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు లో ముఖ్య భూమిక పోషించిన పేద మధ్యతరగతి విద్యార్థులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద, మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారి చదువులు ముందు పోవాలంటే గత పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన రాష్ట్ర సిఎం తన వద్దనే వుంచుకున్న విద్యాశాఖ ను పటిష్టం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నావద్దనే వుంచుకున్నాను చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు పోవాలంటే ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికీ ఆర్టీఎఫ్, ఎంటిఎఫ్ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తే విద్యార్థుల జీవితాలతో వెలుగులు నిండుతాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ పరిధిలోని ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వంలో గాని విద్యా శాఖ అధికారులకు కాని చీమ కుట్టినట్లు లేదన్నారు. తక్షణమే విద్యా శాఖ అధికారులు ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలతో చర్చలూ జరిపి స్కాలర్ షిప్



ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సమ్మె విరమింపచేయాలని కోరడం జరిగింది. ప్రస్తుతం డిగ్రీ విద్యార్థి సెమిస్టర్ పరీక్షలు వస్తున్న నేపథ్యంలో సమ్మెతో తరగతులు నడవకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు కోల్పోయే ప్రమాదం వున్నది తక్షణమే న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరారు.ప్రభుత్వం పంతాలకు పట్టింపులకు పోయి పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బ్రతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమికరించి ఆందోళన లకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు.సమావేశంలో నాయకులు న్యూమాన్, ప్రసన్న, వీరన్న, సంపత్, మణి నాయక్, తరుణ్ పాల్గొన్నారు



## 36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలో భారత్ కు వెండి పతకం సాధించి పెట్టిన - అంబోజు అనిల్ కుమార్

యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 14(వార్త మిర్రర్ )

మలేషియా కౌలానాపూర్ ఏం ఎస్ ఎన్ స్టేడియంలో జరిగే 36వ మలేషియా మాస్టర్ ఛాంపియన్షిప్ అథ్లెటిక్స్-2024 పోటీలలో ఇండియా టీం తరపున యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎమ్) మండల మోరిపిరాల గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ టీమిండియా తరపున మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలో4ఐ400 మీటర్ల రిలే పరుగు పందెంలో టీమిండియా కు వెండి పతకం సాధించి పెట్టాడు. అంబోజు అనిల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు.




## తెలంగాణ రాష్ట్ర డిగ్రీ మరియు పీజీ కళాశాలల బందుకు మద్దత కొరకై

### - ఆర్ కృష్ణయ్యకు డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యం కమిటీ సభ్యుల వినతి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు (ఆర్.టి.ఎఫ్) చెల్లించలేక పోవడం వలన కళాశాలలో నిర్వహించలేని స్థితిలో ఫీజు బకాయిలు చెల్లించే వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ మరియు పీజీ కళాశాలల నిరవధిక బందుకు మద్దతు తెలపాలని మాజీ రాజ్యసభ సభ్యులు బిసి సంఘ నాయకులు ఆర్ కృష్ణయ్యకు తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మూడు సంవత్సరాలు గా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడం వలన కళాశాల ఉపాధ్యాయుల జీతాలు కాలేజీ భవనాల అద్దె కరెంటు బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితిలో కళాశాలలో ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయనిఅన్నారు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అప్పులు చేసి మరి కళాశాలలో నడిపిస్తున్నామని అన్నారు ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో వారు మాకు సహకరించకపోవడం అద్దెకిచ్చిన వారు సహకరించకపోవడం రోజువారి ఖర్చులు కూడా ఇబ్బందిగా మారిందని అన్నారు ప్రభుత్వం మా పరిస్థితిని అర్థం చేసుకొని ఫీజు రియంబర్స్మెంట్ కాయలని తక్షణమే చెల్లించాలని అన్నారు, తప్పని పరిస్థితుల్లో పుట్టి కళాశాల బందుకు పిలుపునిచ్చామని తెలిపారు, మా కళాశాల బందుకు మద్దతు తెలిపాలని ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆర్ కృష్ణయ్య కు ఇంటి పత్రం అందజేశారు కార్యక్రమంలో పురం స్టేట్ ప్రెసిడెంట్ ,రాపర్తి సురేష్ గౌడ్, భాస్కర గౌడ్,తెలంగాణ రాష్ట్ర డిగ్రీ, పి.జీ కళాశాలల యాజమాన్యం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన “ద్యాప నిఖిల్ రెడ్డి”

ఊర్కొండ అక్టోబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోవిందు పర్వతాలు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ”5000 అందజేశారు. మృతుడి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జంగారెడ్డి,ఉపాధ్యక్షుడు ఆంజనేయులు,నాయకులు నరేష్,అనిల్,ప్రకాష్ రెడ్డి, హన్మంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గువ్వ పవన్,గువ్వ శ్రీశైలం, శ్రీకాంత్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం ను కలిసి మెమోరండం అందజేసిన టీఆర్ఆర్ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రవీందర్

### - రజకుల ఎస్సీ రిజర్వేషన్ను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరిన సి.అశోక్

వికారాబాద్, అక్టోబర్ 14(వార్త మిర్రర్) వికారాబాద్ జిల్లా కోడంగల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తన నివాసంలో కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సి.రవీందర్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అన్నారం సాయిలు. రజక కులస్తుల 77 సంవత్సరాల సుదీర్ఘ పోరాటమైన ఎస్సీ రిజర్వేషన్ అంశాన్ని గతంలో 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అదేవిధంగా రానున్న అసెంబ్లీ సమావేశంలో రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని తీర్మానం చేసి కేంద్రాన్ని పంపాలని జిల్లా అధ్యక్షులు ఈ మేరకు కోరారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కిమెమోరండంతో అసెంబ్లీలో మాట్లాడినట్లు వీడియోని చూపించిన వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సి రవీందర్.

# కబ్జాదారుల నుండి మా భూమి మాకు ఇప్పించాలి

మందమర్రి అక్టోబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని మందమర్రి(వి) గ్రామంలోని తమ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు చేపట్టి తమ భూమిని తమకు ఇప్పించాలని మందమర్రి(వి) గ్రామానికి చెందిన సేదం నర్సయ్య, సేదం మల్లేష్ ,సేదం లక్ష్మీ లు కోరారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మందమర్రి(వి) గ్రామంలోని సర్వేనెంబర్ 346లో 4 ఎకరాల భూమిని తమ తాతల నుండి వచ్చిందని, వారసత్వంగా వచ్చిన భూమిని ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి కబ్జా చేశారని, భూమి విషయమై పలుమార్లు భూమి వద్దకు వెళ్తే, తమపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై రెవెన్యూ, పోలీస్ అధికారులను సంప్రదించినప్పటికీ తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి పట్టా పూర్తిగా సేదం నరసయ్య, మల్లేష్, రాజ్ కుమార్ ల పైనే ఉన్నాయని తెలిపారు. 2013 నుండి కబ్జా అయిన భూమి కోసం ప్రయత్నిస్తున్నప్పుడు కబ్జాదారుడు తమరిని బెదిరిస్తున్నాడని, తమ వద్ద పట్టా పాస్ పుస్తకాలు ఉన్నప్పటికీ, ఎలాంటి ఆధారాలు లేని వ్యక్తి కోర్టులో కేసు వేసి, మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు



స్పందించి, ఎస్టి నాయక్ పోడు సామాజిక వర్గానికి చెందిన తమ భూమిని, ఓసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి నుండి విడిపించి, తమకు న్యాయం చేసి, తమ భూమిని తమకే ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రకాష్, లక్ష్మీనరసింహస్వామి, లక్ష్మణ్ ప్రసాద్, ఏదుల మల్లు, వంశీ, విష్ణు, రమాదేవి, మల్లక్క, భాగ్య లు పాల్గొన్నారు.



## 130 మంది లబ్ధిదారులకు 38 లక్షల అరవై వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ అక్టోబర్ 14:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మిర్యాలగూడ మండలం,దామరచర్ల, ఆడవిదేవులపల్లి, వేములపల్లి, మాడుగులపల్లి మండలాలకు చెందిన 130 మంది లబ్ధి దారులకు 38 లక్షల 60వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొడిల శ్రీనివాస్, టీ.అర్జున్, తలకొప్పుల సైదులు, మాలి కాంతరెడ్డి, ఎల్లారెడ్డి, ఎస్కే జిందా, ముఫ్తీ ఉమర్, నరేందర్,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## వల్లంపల్లి గ్రామంలో గ్రంథాలయం ప్రారంభం.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి అక్టోబర్ 14:జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం లోని వల్లంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక (గ్రంథాలయం)ను గ్రామం నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికైన సంపతి రాజ్ కుమార్, గౌరీ అనుప్రియ, దొడ్డి రవీనా, సందెల గణేష్ చేతుల మీదుగా సోమవారం రోజున ప్రారంభించడం జరిగింది. దాతల సహకారంతో మనఊరు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ లైబ్రరీ అన్ని రకాల పుస్తకాలతో అందుబాటులోకి రావడంతో రాబోయే రోజులలో మరింత మంది ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి తోడ్పడుతుందని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గ్రామం నుండి వివిధ రంగాలలో ఉద్యోగాలు చేస్తున్న వారిని సత్కరించడం జరిగింది. అలాగే నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆనంద్ , మన ఊరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెల్మ నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ సమత, మాజీ ఎంపీటీసీ నాయిని మమత - రవి, కార్యదర్శి ప్రవీణ్, గ్రామంలోని అన్ని యూత్ ల సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. దాతలు అందరికి, ఈ నిర్మాణానికి సహకరించినవారికి, ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## శ్రీ వాసవి మాత అమ్మవారి శోభ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

కొండమల్లేపల్లి అక్టోబర్ 14 వార్త మిర్రర్ దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం నాడు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘం కమిటీ వారి పిలుపు మేరకు శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన శ్రీ వాసవి మాత అమ్మవారి పూజ మరియు శోభ యాత్రలో పాల్గొని, వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఆర్య వైశ్య సంఘం వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఆ జగన్మాత ఆశీస్సులతో దేవరకొండ ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో కనకదుర్గమ్మ అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు దేవరకొండ ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా దేవి అమ్మవారి శోభాయాత్రలో భారత కోలాట బృందం గ్రామీణ కళాలకు నిదర్శనం గువ్వలగుట్ట భారత కోలాట బృందం

దేవరకొండ అక్టోబర్ 14 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణం లో స్థానిక హనుమాన్ నగర్ లో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ దుర్గా దేవి అమ్మవారి శోభాయాత్రలో నేరేడు గోమ్ము మండలం గువ్వల గుట్ట గ్రామానికి చెందిన గువ్వలగుట్ట భారత కోలాట బృందం వారు కోలాటాలతో అందర్నీ అలరించారు. భారత కోలాట బృందం మాస్టర్ చందు నాయక్ ఆధ్వర్యంలో అమ్మవారి శోభాయాత్ర పుర వీధుల గుండా అమ్మవారి శోభాయాత్ర అత్యంత శోభాయమాలంగా కోలాటాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాట బృందం వారు అమ్మవారి శోభాయాత్రలో ఇంత మంచి అవకాశం లభించిందని గ్రామీణ కలలను ప్రోత్సహిస్తున్న పట్టణవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో కోలాటాలు నేర్చుకోవడానికి ఆసక్తిగా మహిళలు యువకులు ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని ఇలాంటి కలను ప్రతి ఒక్కరు ఆదరించాలని వారు తెలిపారు. కోలాటం బృందం వారు రాజకీయ సభలలో ఊరేగింపులలో వినాయక నిమజ్జనం సందర్భంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో కోలాట బృందాలు అలరిస్తాయని వాటిని ఆదరించాలని వారు కోరారు. అనంతరం వారిని చందంపేట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య కోలాటం బృందాన్ని అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గువ్వలగుట్ట మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీను నాయక్, మాజీ ఎంపిటిసి రామావత్ రాజ నాయక్, రామావత్ రవి, రామావత్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ఆద్వర్యంలో నిరుద్యోగులకు శిక్షణ

### -ఏరియా సింగరేణి జిఎం దేవేందర్ -

మందమర్రి అక్టోబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే దిశగా,సామాజిక బాధ్యతగా స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కేంద్రాన్ని సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తుందని ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రంలో సింగరేణి ఏరియా సిఎస్ఆర్, రీజనల్ డైరెక్టరేట్ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెనర్షిప్(ఆర్డిఎస్డిఇ), హైదరాబాద్ ఆద్వర్యంలో కంప్యూటర్, డిటిపి కోర్సులను ఆయన ప్రారంబించి మాట్లాడారు. కంప్యూటర్, డిటిపి కోర్సులను ప్రారంభించడం సంతోషంగా ఉందని,స్థానిక నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఈ అండ్ ఎం డిజిఎం వై వెంకటరమణ, జిఎంవిటిసి మేనేజర్ శంకర్, జిఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, కంప్యూటర్ శిక్షకులు బెంజిమెన్ లు పాల్గొన్నారు.

## ఏటీసీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



మందమర్రి అక్టోబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో నూతనంగా ప్రవేశపెట్టిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లలో వివిధ కోర్సుల్లో శిక్షణ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ దేవానంద్ తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.పారిశ్రామిక సంస్థలకు నైపుణ్య మానవ వనరులను అందించడమే లక్ష్యంగా, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా టాటా టెక్నాలజీ సహకారంతో నూతనంగా అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ)లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఏటీసీ కేంద్రంలో ఆరు కోర్సులు నిర్వహిస్తుండగా, అందులో మూడు కోర్సులు ఒక సంవత్సరం కాలవ్యవధి, మిగిలిన మూడు కోర్సులు రెండు సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉన్నాయని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తిగల అభ్యర్థులు అక్టోబర్ 14 నుండి అక్టోబర్ 19 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఐటిఐ వెబ్సైట్ లో అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అనంతరం కళాశాల పని వేళలో సంప్రదించాలని కోరారు. జిల్లాలో 25 ఐటిఐ కళాశాలలు ఉండగా, కేవలం పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మాత్రమే ఏటీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆసక్తి గల 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7013846573, 9154549697, 9885981959 నెంబర్ లను సంప్రదించాలన్నారు.

## కాలుష్య నిర్మూలనకు సహకరించండి నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం వార్త మిర్రర్ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాల యానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతం గా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.



## అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం ఆధ్వర్యంలో శత ఘటాభిషేకం.. శివాలయం నుండి రామాలయం వరకు ర్యాలీలో మహిళలు

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్14:( వార్త మిర్రర్) యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలంలోని శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శంకరనంద స్వామి ఆధ్వర్యంలో సోమవారం రోజున శతగటభిషేకాన్ని ప్రాచీన శివాలయం నుండి స్థానిక చౌరస్తా రామాలయం వరకు గ్రామ మహిళలచే అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో కార్యక్రమాన్ని చేయడం జరిగింది..అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు



## వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

వార్త మిర్రర్ మల్లాపూర్ అక్టోబర్ 14 :

మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా మహిళలు ఆట పాటలతో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నరు .



## గణబాబు ఆధ్వరంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తునారు

విశాఖపట్నం వార్త మిర్రర్ శ్రీ దుర్గా దేవి అమ్మవారు మహొత్సవాల సందర్భంగా ఈరోజు శ్రీహరిపురం కల్పన ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారిని దర్శించుకున ఎమ్మెల్యే గణబాబులి అనంతరం కే ఎస్ ఎన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు గత 29 సంవత్సరాలుగా శివాజీ రెడ్డి గారు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి ...అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాద్ వితరణ చేసిన పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు



## కిష్టంపేట లో ఘనంగా సద్దుల బతుకమ్మ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 14 తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో సోమవారం ఘనంగా జరిగాయి మహిళలు తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా ముస్తాబై తంగేడు, గునుగు, చామంతి, గుమ్మడి పువ్వులు ఈ కాలం పూసే తీరొక్క పూలతో పేర్చి గౌరమ్మను అలంకరించి బొడ్డెమ్మలను సాంప్రదాయ అట పాటలతో అంబేద్కర్ విగ్రహం కూడలి నుండి పాత గ్రామ పంచాయతీ వద్ద నుండి చెరువు వరకు శోభయాత్రగా బతుకమ్మ పాటలతో చేరి బతుకమ్మను చెరువు నీటిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్బంగా కిష్టంపేట యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో పెద్ద స్క్రీన్ లో రెండు చోట్ల కట్టి వైఫై తో పాటు లైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.వీరిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమం లో మహిళలు, పిల్లలు గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డ్ మెంబర్లు, కిష్టంపేట కార్యదర్శి, కుర్మపల్లి కార్యదర్శి, యూత్ సభ్యులు వేల సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ పండుగను విజయవంతం చేశారు.



## టిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ సెప్టెంబర్ 14:( వార్త మిర్రర్ ) నారాయణపూర్

నారాయణపూర్ మండల కేంద్రంలోని సర్వేలు గ్రామంలో మాజీ శివాలయం చైర్మన్ వర్ధ%శీ%నాగార్జున అనారోగ్యంతో సర్జరీ అయినందున ఇంటికి వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నర్రి నర్సింహ మాజీ సర్పంచ్ కట్టల బిక్షపతి మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ వేముల జగన్ రెడ్డి నల్పరాజు స్వామి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కట్టెల మల్లేష్ ఈ సన్ శేఖర్ మొగిలి పాక వెంకటేష్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు